సంచలన దినపత్రిక

# హంస కలం వార్త

PRGI :T/TG/2026/0126/4786/1242



రిపోర్టర్లు కావలెను

హైదరాబాద్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో విజయవంతంగా నడుపబడుతున్న హంస కలం వార్త పత్రికకు జిల్లాల వారిగా స్టాపర్లు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను (అనుభవం గల వారికి ప్రాధాన్యత)

సంప్రదించవలసిన సెల్ నెంబర్

9346255044

9966555449



తెలంగాణ - ఆంధ్రప్రదేశ్,సంపుటి :01,సంచిక :57 ,చీఫ్ ఎడిటర్ : వడ్ల మధుసూదన్ చారి,వెల రూ. 4/-,

శనివారం 14-03-2026


## ఇరాన్ సహజ సిద్ధమైన హక్కులను అధికారికంగా గుర్తించాలి



- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుతున్న వేళ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సంచలన ప్రకటన చేశారు.

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుతున్న వేళ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సంచలన ప్రకటన చేశారు.అమెరికా-ఇజ్రాయెల్ దళాలతో సాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలంటే మిగతా 2లో

## ఇరాన్‌పై దాడులతోనే చమురు ధరలు తగ్గుతాయి



- ఇరాన్‌పై సైనిక చర్యతో చమురు ధరలు తగ్గుతాయన్న డొనాల్డ్ ట్రంప్
- 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'తో ఇరాన్ సైన్యాన్ని నాశనం చేశామని వెల్లడి
- ఇరాన్ వాయుసేన, రాడార్ వ్యవస్థలు పూర్తిగా ధ్వంసమయ్యాయని వ్యాఖ్య

ఇరాన్‌పై అమెరికా చేపట్టిన సైనిక చర్య కారణంగానే ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు తగ్గుతాయని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## స్పీకర్ నిర్ణయం శాసన వ్యవస్థ చరిత్రలో చీకటి రోజు




- పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి కి స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తి ని అపహాస్యం చేసినట్టే అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.
- స్పీకర్ నిర్ణయం శాసన వ్యవస్థ చరిత్రలో చీకటి రోజుగా మిగిలిపోతుందని విమర్శించారు.
- ప్రజలు ఒక పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపించిన ప్రజాప్రతినిధులు తర్వాత అధికారంలో ఉన్న పార్టీలో పనిచేయడం ప్రజల తీర్పును తుంగలో తొక్కినట్టేనని అన్నారు.

హైదరాబాద్ : పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి కి స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తి ని అపహాస్యం చేసినట్టే అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. స్పీకర్ నిర్ణయం శాసన వ్యవస్థ చరిత్రలో చీకటి రోజుగా మిగతా 2లో

## నెట్ ఫ్లిక్స్ తో నా కల
# నిజం కాబోతోంది

**విజన్-2047కు అనుగుణంగా రోడ్ల అభివృద్ధికి ప్లాన్**

**రోడ్ల నిర్మాణంలో సమస్యలు లేకుండా చూడాలి...**

**ఆసుపత్రుల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి**

- నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.
- ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో కార్యాలయాన్ని హైటెక్ సిటీలో ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.
- హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని నెట్ ఫ్లిక్స్ కు మా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు.
- బాల్యం నుంచే తనకు సినిమాలపై ఆకస్తి ఉందని తన చిన్నతనం నుంచి ఇప్పటి వరకు సినిమాలో అనేక మార్పులు వచ్చాయన్నారు.
- నెట్ ఫ్లిక్స్ కు ఇది దేశంలోనే రెండో కార్యాలయం అని సీఎం చెప్పారు. మా దృష్టి హాలీవుడ్ పైననే అని నేను గతం లోనే చెప్పాను
- నెట్ ఫ్లిక్స్ తో నా కల నిజం కాబోతుందన్నారు. ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నాం.



నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్ వచ్చిందంటే హాలీవుడ్ వచ్చినట్లేనని నెట్‌ఫ్లిక్స్‌ను హైదరాబాద్‌కు ఆహ్వానిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన నెట్‌ఫ్లిక్స్ ఐలైన్ స్టూడియో కార్యాలయాన్ని హైటెక్ సిటీలో ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. హైదరాబాద్ అన్ని అవకాశాలను కల్పిస్తుందని నెట్ ఫ్లిక్స్ కు మా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు. బాల్యం నుంచే తనకు సినిమాలపై ఆకస్తి ఉందని తన చిన్నతనం మిగతా 2లో

## స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం తెలంగాణ
# ప్రజల తీర్పును కాలరాయడమే

స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

అడుగడుగునా అగౌరవం

రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యానికి అడుగడుగునా అగౌరవం ఎదురవుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.




రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యానికి అడుగడుగునా అగౌరవం ఎదురవుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి లాంటి పార్టీ ఫిరాయింపుదారులకు స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం తెలంగాణ ప్రజల తీర్పును కాలరాయడమేనని మండిపడ్డారు. గతంలో బీఆర్ఎస్ అనుసరించిన విధానాలు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. ఒక ప్రకటనలో పేర్కొంటూ బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచి, తర్వాత ముఖ్యమంత్రి సమక్షంలో కండువా మార్చుకుని, ఏకంగా కాంగ్రెస్ బీ-ఫామ్ మీద మిగతా 2లో

## స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తాం




- పార్టీ ఫిరాయింపు అంశంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్‌ను శాసనసభ స్పీకర్ డిస్మిస్ చేయడం దారుణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.
- శాసనవ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా తీర్పు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

హైదరాబాద్, : పార్టీ ఫిరాయింపు అంశంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత పిటిషన్‌ను శాసనసభ స్పీకర్ మిగతా 2లో

## 'ఆందోళన వద్దు
# శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం'

**ఆత్మనిర్భర్ అవసరం**

- గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.
- రూ. 10 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.




గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి తరలించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కేరళలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 10 వేల కోట్ల మిగతా 2లో

## వ్యక్తిగత విమర్శలు చేస్తూ
# సభను పక్కదారి పట్టిస్తున్నారు


**'చరిత్రలో ఇదే తొలిసారి': లోక్‌సభలో రాహుల్ ఆగ్రహం**

- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో విడతలో రాజకీయ సెగలు మరింతగా రాజుకున్నాయి.
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సభలో తీవ్ర ఉత్కంఠకు దారితీసింది.



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో విడతలో రాజకీయ సెగలు మరింతగా రాజుకున్నాయి. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం సభలో మిగతా 2లో

## ప్రజాసేవలో భాగస్వామ్యం.. భగవంతుడిచ్చిన వరం !



- అభివృద్ధికి బాటలు వేద్దాం..
- సమన్వయంతో సమస్యల పరిష్కారం..
- అందరి లక్ష్యం ప్రజా శ్రేయస్సే..
- "రాజకీయాల్లోకి మనం వచ్చింది కేవలం ప్రజా సేవ కోసమే. ఐదేళ్ల తర్వాత మనం పదవి నుంచి దిగిపోయేటప్పుడు.. మన గ్రామం, మన వార్డు ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలు మనల్ని మనస్ఫూర్తిగా అభినందించాలి.

"రాజకీయాల్లోకి మనం వచ్చింది కేవలం ప్రజా సేవ కోసమే. ఐదేళ్ల తర్వాత మనం పదవి నుంచి దిగిపోయేటప్పుడు.. మిగతా 2లో

## ప్రభుత్వం ప్రజలకు
# క్షమాపణలు చెప్పాలి

**సత్యం తోడుగా ఉన్నంత వరకు అంటూ ట్వీట్**

**ఇళ్లను కూల్చేసేందుకు ప్రభుత్వానికి ఎంత ధైర్యం**

- ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ నోటీసులు ఇవ్వడం పట్ల జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు.
- ఈ నెల 16వ తేదీన విచారణకు హాజరుకావాలని సీబీఐ అధికారులు తెలిపారని. సీబీఐనోటీసులపై మా లీగల్ టీమ్ తో చర్చిస్తున్నట్లు చెప్పారు.
- ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేసిన కవిత.. 'ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో చార్జెస్ ఫ్రేమ్ చేయడానికి కూడా రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరిస్తూ కేసును కొట్టేసింది.
- కేసు కొట్టేయడంతో పాటు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను సైతం ఎంక్వయిరీ చేయాలని సైతం కోర్టు కామెంట్ చేసింది.
- ఇదంతా మీ అవగాహనలో ఉన్నది. అయితే రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుపై సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది.
- ఈ కేసు విచారణ ఈనెల 16న ఉన్నదన్న విషయాన్నీ సీబీఐ అధికారులు స్వయంగా తెలియ చేశారు.



ప్రైవేట్ ప్రాపర్టీలోకి వచ్చి ఇళ్లను కూల్చేసేందుకు ప్రభుత్వానికి ఎంత ధైర్యం అని.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉన్నదా అనే అనుమానం కలిగేలా అర్ధరాత్రి పేదల ఇళ్లను కూల్చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో సీబీఐ నోటీసులు ఇవ్వడం పట్ల జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈ నెల 16వ తేదీన విచారణకు హాజరుకావాలని సీబీఐ అధికారులు తెలిపారని. సీబీఐనోటీసులపై మా లీగల్ టీమ్ తో చర్చిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేసిన కవిత.. 'ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో చార్జెస్ ఫ్రేమ్ చేయడానికి కూడా మిగతా 2లో

## ముస్లింలను ఓటు బ్యాంకులా చూస్తున్న కాంగ్రెస్



- కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను ఓటు బ్యాంకులా చూస్తున్నదని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు.
- మోండా డివిజన్‌లోని ఇస్లామియా మజీద్‌లో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను ఓటు బ్యాంకులా చూస్తున్నదని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే మిగతా 2లో

## ఇరాన్ సహజ సిద్ధమైన హక్కులను అధికారికంగా గుర్తించాలి

మూడు కీలక షరతులను ఆయన తెరపైకి తెచ్చారు. ఈ డిమాండ్లకు అంగీకరిస్తేనే ప్రపంచ ఇంధన రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధిని తక్షణమే తెరుస్తామని ఇరాన్ స్పష్టం చేసింది. ఈ మేరకు పెజెష్కియాన్ తన సోషల్ మీడియా వేదికగా అంతర్జాతీయ సమాజానికి ఇరాన్ పక్షాన ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు.అంతర్జాతీయ వేదికలపై ఇరాన్ సహజ సిద్ధమైన హక్కులను అధికారికంగా గుర్తించాలని తెలిపారు. ప్రస్తుత యుద్ధం కారణంగా ఇరాన్‌కు జరిగిన ఆస్తి, ప్రాణ నష్టానికి అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇరాన్ సార్వభౌమాధికారంపై మళ్లీ ఎటువంటి దాడులు చేయబోమని అంతర్జాతీయంగా గ్యారెంటీ (హామీ) ఇవ్వాలని వెల్లడించారు.గత ఫిబ్రవరి 28వ తేదీన అమెరికా-ఇజ్రాయెల్ దళాలు సంయుక్తంగా ఇరాన్‌పై ఆకస్మిక దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌లో ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా ఖమేనీ సహా పలువురు అగ్రశ్రేణి నాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో ఆగ్రహానికి గురైన ఇరాన్.. ప్రతీకారంగా ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలపై దాడులు కొనసాగిస్తోంది. ముఖ్యంగా హర్మూజ్ జలసంధిలో చమురు ట్యాంకర్లను పేల్చివేయడంతో ప్రపంచ వ్యాప్తంగా చమురు ధరలపై ప్రభావం పడుతోంది.

## ఇరాన్‌పై దాడులతోనే చమురు ధరలు తగ్గుతాయి

డొనాల్డ్ ట్రంప్ అన్నారు. వ్యూహాత్మక నిల్వల నుంచి అత్యవసరంగా ముడిచమురును విడుదల చేయడం, టెహ్రాన్‌పై ఒత్తిడి కొనసాగించడం ద్వారా ఇంధన మార్కెట్లు స్థిరపడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కెంటకీలోని హెబ్రాన్‌లో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో మద్దతుదారులను ఉద్దేశించి ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.ఇరాన్‌లోని ఉగ్రవాద పాలన నుంచి ముప్పును నివారించేందుకే ‘ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ’ చేపట్టామని, ఈ ఆపరేషన్ విజయవంతమైందని ట్రంప్ తెలిపారు. గత 11 రోజులుగా అమెరికా దళాలు ఇరాన్ సైనిక సామర్థ్యానికి భారీ నష్టం కలిగించాయని చెప్పారు. “మా సైన్యం ఇరాన్‌ను దాదాపుగా నాశనం చేసింది” అని ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ వైమానిక దళం పూర్తిగా ధ్వంసమైందని, ఆ దేశంలో రాడార్, విమాన విధ్వంసక వ్యవస్థలు పనిచేయడం లేదని పేర్కొన్నారు. ఇరాన్ క్షిపణి సామర్థ్యం 90 శాతం, డ్రోన్ల సామర్థ్యం 85 శాతం తగ్గిపోయిందని ఆయన వివరించారు.ఈ సైనిక చర్యలతో పాటు, ఇంధన మార్కెట్లను రక్షించడానికి కూడా చర్యలు తీసుకుంటున్నామని ట్రంప్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ ఇంధన సంస్థ (×జూా) ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల వ్యూహాత్మక నిల్వల నుంచి రికార్డు స్థాయిలో 40 కోట్ల బ్యారెళ్ల చమురును విడుదల చేయడానికి అంగీకరించిందని తెలిపారు. దీనివల్ల చమురు ధరలు గణనీయంగా తగ్గుతాయని అన్నారు. తమ లక్ష్యాలు పూర్తయ్యే వరకు ఇరాన్‌పై సైనిక చర్యలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## స్పీకర్ నిర్ణయం శాసన వ్యవస్థ చరిత్రలో చీకటి రోజు

మిగిలిపోతుందని విమర్శించారు.ప్రజలు ఒక పార్టీ గుర్తుపై ఓటు వేసి గెలిపించిన ప్రజాప్రతినిధులు తర్వాత అధికారంలో ఉన్న పార్టీలో పనిచేయడం ప్రజల తీర్పును తుంగలో తొక్కినట్టేనని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్‌కు స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం అంటే ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచి, ప్రజల తీర్పును పూర్తిగా అవమానించినట్టేనని వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శించారు.కడియం శ్రీహరి కూతురు కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా ఎన్నికల్లో పోటీ చేసిన విషయం అందరికీ తెలిసిందేనని గుర్తుచేశారు. కడియం శ్రీహరి స్వయంగా కాంగ్రెస్ కండువా వేసుకుని తన కూతురు తరపున ఎన్నికల ప్రచారం చేయడమే కాకుండా, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ బీఫామ్‌పై పోటీ చేసిన అభ్యర్థుల తరపున బహిరంగంగా ప్రచారం చేసిన విషయం ప్రజలు ప్రత్యక్షంగా చూశారని తెలిపారు.ఇలాంటి స్పష్టమైన పరిస్థితుల్లో కూడా వారికి స్పీకర్ క్లిన్ చిట్ ఇవ్వడం పార్టీ ఫిరాయింపు లను ప్రోత్సహించే చర్య మాత్రమే కాకుండా రాజ్యాంగ వ్యవస్థలను అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా ఉపయోగిస్తున్నారనే వాదనకు బలం చేకూరుస్తుందని విమర్శించారు. స్పీకర్ తీసుకున్న నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని, పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించే ఈ తీర్పు శాసన వ్యవస్థ చరిత్రలో ఒక చీకటి రోజుగా నిలుస్తుందని పేర్కొన్నారు.


## స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తాం

డిస్మిస్ చేయడం దారుణమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. శాసనవ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా తీర్పు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్ తీర్పును సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయిస్తామని వెల్లడించారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసినా అనర్హతవేటు వర్తించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో శాసన వ్యవస్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కన్నతల్లే బిడ్డను చంపడం ఎంత పాపమో... శాసన వ్యవ స్థే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంతకంటే పాపమన్నారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రచారం చేసినా పార్టీ ఫిరాయించలేదని చెప్పడం హాస్యాస్పదమని చెప్పారు. గాంధీభవన్‌లో సంసారం చేస్తూ...కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నా ఫిరాయింపులు వర్తించకపోవడం ప్రజాస్వామ్యానికే చేటని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డే ఆయా నేతలకు స్వయంగా కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించింది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఈ అంశంపై సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించేలా.. శాసన వ్యవస్థపై ప్రజలు నమ్మకం కోల్పోయేలా స్పీకర్ తీర్పు ఉందన్నారు. పార్టీ ఫిరాయింపులపై చెంప చెళ్లుమనే లా న్యాయవ్యవస్థ తీర్పు ఇస్తుందనే నమ్మకముందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజాసేవలో భాగస్వామ్యం.. భగవంతుడిచ్చిన వరం !

మన గ్రామం, మన వార్డు ఎంతో అభివృద్ధి చెందిందని ప్రజలు మనల్ని మనస్ఫూర్తిగా అభినందించాలి.ఆ ఆత్మీయతే మనం సంపాదించుకునే అసలైన ఆస్తి” అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.గ్రామ పంచాయతీల బలోపేతం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. “గడిచిన కొద్ది రోజుల్లోనే పంచాయతీల ఖాతాల్లోకి గణనీయంగా నిధులు జమ అయ్యాయి. మార్చి ఆఖరు నాటికి మరిన్ని నిధులు రాబోతున్నాయి. ఈ నిధులను ఒక ప్రణాళికాబద్ధంగా, ప్రజలకు ఉపయోగపడే పనుల కోసం వినియోగించాలి. మన సొంత డబ్బును ఎంత జాగ్రత్తగా వాడుకుంటామో.. ప్రజాధనాన్ని కూడా అంతే బాధ్యతగా కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టాలి” అని సర్పంచులకు సూచించారు.అభివృద్ధి పనుల నిర్వహణలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి కోరారు. ముఖ్యంగా తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పనలో చిన్నపాటి సమయస్ఫూర్తితో వ్యవహరిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.“ఎన్నికల వరకే రాజకీయాలు.. గెలిచిన తర్వాత మనమంతా ప్రజల సేవకులం. పార్టీలకతీతంగా ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి” అని మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధులకు అధికారులు పూర్తి స్థాయిలో మార్గనిర్దేశం చేస్తూ, వారిని ప్రోత్సహించాలని ఈ వేదిక ద్వారా కోరారు. ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల ప్రణాళికలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

## ముస్లింలను ఓటు బ్యాంకులా చూస్తున్న కాంగ్రెస్



తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. మోండా డివిజన్‌లోని ఇస్లామియా మజీద్‌లో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు. ప్రత్యేక ప్రార్ధనల అనంతరం రోజా చేపట్టిన ముస్లింలకు పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. ఇఫ్తార్ ఏర్పాటు చేసిన ఆయూబ్, ఆసీఫ్‌లను అభినందించారు. కేసీఆర్ ప్రభుత్వం రంజాన్ సందర్భంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడమే కాకుండా, రంజాన్ కిట్ కింద నూతన దుస్తులను అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు.అదేవిధంగా రంజాన్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో మసీదులు, ఈద్గాల వద్ద అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలను పట్టించుకోవడం లేదని అన్నారు. అమెరికా, ఇరాన్, ఇరాక్ యుద్ధంతో రానున్న రోజులలో సమస్యలు ఏర్పడనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు తలసాని స్కైలాబ్‌యాదవ్, తలసాని శివయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నెట్ ఫ్లిక్స్ తో నా కల నిజం కాబోతోంది

నుంచి ఇప్పటి వరకు సినిమాల్లో అనేక మార్పులు వచ్చాయన్నారు. బాహుబలి, కల్కి, ఆర్ఆర్ఆర్, అరుంధతి వంటి అత్యున్నత సాంకేతికతతో కూడిన సినిమాలు వచ్చాయని గుర్తు చేశారు. తెలుగు చిత్రపరిశ్రమను చెన్నై నుంచి ఎన్టీఆర్, అక్కినేని నాగేశ్వరరావు హైదరాబాద్?కు తీసుకు వచ్చారన్నారు.

భూమి ఇచ్చేందుకు రెడీ:

నెట్ ఫ్లిక్స్ కు ఇది దేశంలోనే రెండో కార్యాలయం అని సీఎం చెప్పారు. మా దృష్టి హాలివుడ్ పైననే అని నేను గతం లోనే చెప్పాను. నెట్ ఫ్లిక్స్ తో నా కల నిజం కాబోతుందన్నారు. ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నాం. మీ విస్తరణకు పెద్ద ఆఫీస్ నిర్మాణానికి కావాల్సిన భూమి ఫ్యూచర్ సిటీలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. నెట్ ఫ్లిక్స్ కార్పొరేట్ ఆఫీస్ ను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని కోరుతున్నానన్నారు. ప్రపంచంలో ఉన్న 500 పెద్ద కంపెనీలు తెలంగాణ కు తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలంగాణలో మీ పెట్టుబడికి పూర్తి రక్షణ ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ అంటేనే వ్యాపారం అని చెప్పారు.రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధిని దీర్ఘకాలిక దృష్టితో ముందుకు తీసుకెళ్లాలని, 2047 విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.హైదరాబాద్ నగరం నుంచి రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా నిర్ణీత సమయంలో చేరుకునేలా రోడ్ల అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి ప్రణాళికలు, పురోగతి, భవిష్యత్ అవసరాలపై అధికారులు ప్రెజెంటేషన్ ఇచ్చారు. 2047 విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా చేపట్టాల్సిన చర్యలపై సీఎం అధికారులతో చర్చించారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దేందుకు కనెక్టివిటీ రోడ్ల అభివృద్ధికి అవసరమైన చర్యలను గుర్తించాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే గుర్తించిన ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.రోడ్ల నిర్మాణంలో సమస్యలు తలెత్తకుండా జీహెచ్ఎంసీ, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమీక్షలు నిర్వహించి స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్లాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రానికి రింగ్ రోడ్డు అభివృద్ధి చేసే అంశాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. అలాగే ఆ రింగ్ రోడ్లను జాతీయ, రాష్ట్ర హైవేలతో అనుసంధానించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సాధ్యాసాధ్యాలను సమగ్రంగా అధ్యయనం చేసి పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.ఇక ఆరోగ్య రంగంపై కూడా సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న టీచింగ్ హాస్పిటల్స్, పెద్ద ఆసుపత్రుల భవనాల పనులు వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సూచించారు. పేదలకు మరింత మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చేలా ఆసుపత్రి భవనాల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు సహా రోడ్లు భవనాల శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పాలనలో సాంకేతికతను మరింత తీసుకువచ్చేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. డేటా డ్రైవెన్ గవర్నెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కూడా గణనీయంగా పెరగాలని అన్నారు. డిజిటల్ లిటరసీని పెంచాలని ఈ సంవత్సరం లక్ష్యంగా పెట్టుకుందామని సూచించారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.సెప్టెంబర్‌లో ప్రాజెక్టులు పూర్తి చేసి యాక్షన్ టేకెన్ రిపోర్టు అందరిముందు పెడతామని ముఖ్యమంత్రి అన్నారు. అందుకు అనుగుణంగానే కలెక్టర్లు పెట్టుబడుల ప్రతిపాదనలకు సంబంధించిన ప్రాజెక్టులపై వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ప్రాజెక్టులన్నీ వచ్చే బాధ్యతను జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని పేర్కొన్నారు. మార్చి 23వ తేదీన ఆర్సెలార్మిట్టల్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు.రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులు కూడా త్వరలో ప్రారంభమవుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. 2028 మార్చిలోగా పూర్తి చేసేలా లక్ష్యం నిర్దేశించుకున్నట్లు తెలిపారు. కొప్పర్తి, ఓర్వకల్లు లాంటి ప్రాంతాలు పారిశ్రామిక క్లస్టర్లుగా తయారు కావాలని ముఖ్యమంత్రి అన్నారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రజల్లోకి ప్రభుత్వ విధానాలు సమర్థంగా వెళ్లాలని కలెక్టర్లకు సూచించారు.పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై చర్చ జరగాలని చంద్రబాబునాయుడు అన్నారు. పీ4 కూడా ఒక గేమ్ ఛేంజర్ అని, కానీ రావడానికి కొంత సమయంపడుతుందని అన్నారు. దీని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కలెక్టర్లు పీ4ను మానిటర్ చేయాలని ముఖ్యమంత్రి కోరారు. 2047 నాటికి రూ.55 లక్షల తలసరి ఆదాయం మన లక్ష్యమని అన్నారు.ప్రభుత్వం పని చేసేది మిలియనీర్లు లేదా బిలియనీర్ల కోసం కాదని పేదల అభ్యున్నతి కోసమని ముఖ్యమంత్రి అన్నారు. మహిళా సంఘాలు తయారు చేసే ఉత్పత్తులు స్వయం బ్రాండ్‌తో మార్కెటింగ్ చేసేలా దృష్టి పెట్టాలని అన్నారు. ఇరాన్ సహా ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధ ప్రభావాలు మనపై కూడా పరోక్షంగా పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రవాసాంధ్రులు వేర్వేరు దేశాల్లో విస్తరించి ఉన్నారని అన్నారు. కొన్ని ఉత్పత్తుల ధరలు పెరుగుతుంటే, గుడ్లు, అరటి పండు లాంటి ఉత్పత్తుల ధరలు పడిపోతున్నాయని అన్నారు. ప్రత్యామ్నాయ మార్కెట్లకు మన ఉత్పత్తులు చేరుకోవాలని అన్నారు.అధికారులు, ప్రభుత్వం, ప్రజల మధ్య స్పష్టత సమన్వయం లేకుంటే అనుకున్న ఫలితాలు రావని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 20 నెలల కాలంలో సమష్టి కృషితో ఒక నూతన రాజకీయ, పాలనా సంస్కృతికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. అభివృద్ధి-సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. మార్చి 13న అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేస్తామని తెలిపారు. ప్రతినెలా సంక్షేమ పథకాలపై సంక్షేమ క్యాలెండర్ ను విడుదల చేస్తామన్నారు. జులైలో వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభిస్తామని, 2027లో పోలవరాన్ని జాతికి అంకితమిస్తామని చంద్రబాబు ప్రకటించారు. అలాగే వచ్చే ఏడాది మార్చినాటికి రాష్ట్రంలో ఎక్కడా భూ వివాదాలు లేకుండా చేస్తామన్నారు.

# ప్రభుత్వం ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరిస్తూ కేసును కొట్టేసింది. కేసు కొట్టేయడంతో పాటు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను సైతం ఎంక్వయిరీ చేయాలని సైతం కోర్టు కామెంట్ చేసింది. ఇదంతా మీ అవగాహనలో ఉన్నది. అయితే రౌస్ అవెన్యూ కోర్టు తీర్పుపై సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు విచారణ ఈనెల 16న ఉన్నదన్న విషయాన్నీ సీబీఐ అధికారులు స్వయంగా తెలియ చేశారు. సత్యం నా తోడుగా ఉన్నంత వరకు సంపూర్ణంగా అధికారులకు సహకరిస్తాను’ అని ట్వీట్ చేశారు.దేశ రాజకీయాల్లో సంచలనంగా మారిన లిక్కర్ స్కామ్ కేసులో కవితను 2024 మార్చి 15న ఈడీ అరెస్టు చేసింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్ట్ చేసినట్లు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ అప్పట్లో ప్రకటించారు. ఈ కేసు విచారణ అనంతరం కవితను తిహార్ జైలుకు తరలించారు. అదే ఏడాది ఆగస్టులో కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అంతకు ముందే ఢిల్లీ మద్యం పాలసీలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ 2022 ఆగస్టులో సీబీఐ కేసు నమోదు చేసింది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కవితను అరెస్టు చేయడం తెలంగాణ రాజకీయాల్లో సెన్సేషన్ గా మారింది. అయితే ఇప్పుడు కవిత బీఆర్ఎస్ నుండి సస్పెండ్ అయి సొంతంగా రాజకీయ పార్టీ ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇటువంటి తరుణంలో సీబీఐ నుంచి మళ్లీ నోటీసులు రావడంతో స్టేట్ పాలిటిక్స్ లో ఎలాంటి పరిణామాలు జరుగుతున్నాయనేది వేచి చూడాలి. ప్రైవేట్ ప్రాపర్టీలోకి వచ్చి ఇళ్లను కూల్చేసేందుకు ప్రభుత్వానికి ఎంత ధైర్యం అని.. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉన్నదా అనే అనుమానం కలిగేలా అర్ధరాత్రి పేదల ఇళ్లను కూల్చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.రాజ్యాంగం పట్టుకొని తిరిగే రాహుల్‌గాంధీ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై గట్టి చర్యలు తీసుకోవాలని.. దీనిపై ప్రభుత్వం వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే మీరు రాజ్యాంగం పట్టుకోవటం వృథా అన్నారు. ఖమ్మం వెలుగుమట్ల బాధితుల ఇళ్లు కూల్చేసిన చోటనే ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కవిత, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష బుధవారం సాయంత్రం విరమించారు. రిటైర్డ్ జడ్జి జస్టిస్ ఈశ్వరయ్య సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ప్రభుత్వం ఆక్రమణదారులు అంటూ వెలుగుమట్లలో ఇండ్లు కూల్చేసిన వారినే ఆ స్థలాలకు యజమానులుగా పేర్కొంటూ టోకెన్లు జారీ చేయడంతో దీక్ష విరమిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. వెలుగుమట్లలో జరిగిన ఘటనపై రాష్ట్ర ప్రజలంతా బాధగా ఉన్నారన్నారు. బాధితులను అవహేళన చేస్తూ వారికి భూమి మీద హక్కులు లేవంటూ మాట్లాడారని.. ఘటన తర్వాత చాలా పార్టీలు టూరిస్టుల మాదిరిగా బాధితుల వద్దకు వెళ్లారని.. కానీ వారి సమస్య పరిష్కారమయ్యేలా పెద్ద ఎత్తున పోరాటం చేయలేదని అన్నారు. అన్ని అర్హతలు ఉన్న వారి ఇళ్లు కూలగొట్టే అధికారం అసలు ఈ ప్రభుత్వానికి ఎక్కడిదని నిలదీశారు. ఇలాంటి ఘటనపై ఎలాంటి పోరాటం చేయాలన్న దానిపై విశారదన్ మహారాజ్‌తో మాట్లాడానని.. భూదాన్ భూమి ఎట్టి పరిస్థితుల్లో పేదలకే అప్పగించాలని తాము సీరియస్‌గా తీసుకున్నామని తెలిపారు. భూమి ఆక్రమించుకున్నారని మొన్నటివరకు చెప్పిన మంత్రులు.. తాజాగా ప్రెస్‌మీట్ పెట్టి అక్కడ అర్హులు ఉన్నారని చెబుతున్నారని అన్నారు. మంత్రులు 310 మందికి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని ప్రకటించారని.. డిసెంబర్ 9న సీఎం వచ్చి గృహప్రవేశం చేస్తారని భట్టి చెబుతున్నారని.. కానీ, ఇచ్చిన టోకెన్లపై తమకు ఇంకా అనుమానం ఉన్నదన్నారు. లే అవుట్ చేసి ఫిజికల్ ప్రాపర్టీని ప్రతి కుటుంబానికి చూపించే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కూల్చిన ఇళ్లను కొంతమంది పది లక్షలతో కొంతమంది 20 లక్షలతో కొంతమంది 30 లక్షలతో కట్టుకున్నారని.. కానీ ప్రభుత్వం మాత్రం అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెబుతున్నదని.. 5 లక్షల రూపాయలు మాత్రమే ఇస్తే వారి మిగతా నష్టం ఎవరు భరిస్తారని ప్రశ్నించారు. బాధితులకు సంపూర్ణ న్యాయం జరిగిందా లేదా అన్నది తాము ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ వేసుకుంటామన్నారు. జస్టిస్ ఈశ్వరయ్య సమక్షంలో మళ్లీ బాధితులతో వెళ్లి మాట్లాడుతామని చెప్పారు. వారందరికీ సంపూర్ణ న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదన్నారు.

# ‘ఆందోళన వద్దు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం’

విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులను కాంగ్రెస్ రాజకీయంగా వాడుకుంటుందని దుయ్యబట్టారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయని కాంగ్రెస్ పార్టీ ఈ గడ్డు పరిస్థితులనూ రాజకీయం చేస్తుందన్నారు. వీటిని సైతం రాజకీయంగా వాడుకుంటుందన్నారు. యుద్ధంపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు చేస్తోందని గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంక్షిస్తుందని ఆ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ బాధ్యతాయుతంగా మట్లాడుతున్నారని.. దేశ యువతపై రాహుల్ గాంధీకి సరైన అవగాహన లేదని మోదీ ఆరోపించారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధంతో భారతీయుల భద్రతపై ఆందోళన నెలకొందన్నారు. మోదీ మాట్లాడుతూ “ మన దేశ ప్రజలు సమస్యల్లో ఉన్న ప్రతీసారి వారిని కాపాడడానికి శాయశక్తులా ప్రయత్నిస్తాం. ఇరాక్ సంక్షోభంలో భారతీయ నర్సులను క్షేమంగా తీసుకవచ్చాం. యెమెన్‌లో ఉగ్రవాదుల చెర నుంచి ఫాదర్ టామ్‌ను రక్షించాం “ అని అన్నారు. ప్రస్తుతం గల్ఫ్‌లో జరుగుతున్న సంక్షోభం స్వయం సమృద్ధితి అవసరాన్ని మరింత నొక్కిచెబుతుందన్నారు.కేంద్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆత్మనిర్భర్ భారత్ ఎంత అవసరమో ఇటీవల కాలంలో జరిగిన సంక్షోభాలు తెలియజేస్తున్నాయన్నారు. కరోనా , ఉక్రెయిన్- రష్యా యుద్ధం, ఇరాన్ వార్ దాని అవసరాన్ని తెలియజేశాయన్నారు. ఆత్మనిర్భర్ ప్రారంభ సమయంలో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు దానిని ఎగతాళి చేశాయని ప్రస్తుతం దాని విలువ అందరికీ అర్థమైందని తెలిపారు. దేశం ఇతర దేశాలపై ఆదారపడేలా చేసిందని ఈ రెండు పార్టీలే ఇంతకాలం భారత్‌ను వేరే దేశాలపై ఆధారపడేలా చేశాయన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఇంధన రంగంలో ఆత్మనిర్భర్ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. ఇంధనం కోసం ఇతర దేశాలపై ఆదారపడడం చాలావరకూ తగ్గించుకున్నామన్నారు. ప్రత్యామ్నయ ఇంధన వనరులపై ఫోకస్ పెట్టామని తెలిపారు. పెట్రోల్, డీజిల్ దిగుమతులు తగ్గించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అందుకే కేంద్రం ఎలక్ట్రిక్ బస్సులకు, వాహనాలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని మోదీ అన్నారు. ప్రస్తుతం గల్ఫ్‌లో చిక్కుకున్న భారతీయులకు ఆయా దేశాలు తగిన రక్షణ కల్పిస్తున్నాయని అందుకు వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలని తెలిపారు.విజయ డెయిరీ వివాదంపై ఆయన స్పందించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.తెలంగాణ విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి చేసిన ఆరోపణలపై లోకేశ్ మాట్లాడారు. తమరు చేసిన ఆరోపణలపై తాము సమీక్షిస్తున్నామని తెలిపారు. విజయ డెయిరీ పాలు శ్యాంపిల్స్‌ను తీసుకుని ఏపీడీడీసీఎఫ్ నాణ్యత పరీక్షలను నిర్వహిస్తోందని తెలిపారు. సీఎఎల్ఎఫ్-ఎన్డీడీబీ పరీక్ష నివేదికలనూ పరిశీలిస్తామని చెప్పారు.

# వ్యక్తిగత విమర్శలు చేస్తూ సభను పక్కదారి పట్టిస్తున్నారు

తీవ్ర ఉత్కంఠకు దారితీసింది. సభ ప్రారంభం కాగానే విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించడంతో గందరగోళం నెలకొంది. చర్చ సందర్భంగా అధికార పక్ష సభ్యులు పదేపదే తన పేరును ప్రస్తావించడంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో ప్రతిపక్ష నేతను సభలో మాట్లాడనివ్వకుండా అడ్డుకోవడం ఇదే తొలిసారి అని ఆయన మండిపడ్డారు. తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ సభను పక్కదారి పట్టిస్తున్నారని దుయ్యబట్టారు.సభాపతి ఓం బిర్లా అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్షాల గొంతు నొక్కేస్తున్నారని విపక్ష సభ్యులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ అవిశ్వాస తీర్మానంపై ఫిబ్రవరిలోనే సుమారు 118 మంది ఎంపీలు సంతకాలు చేయగా, దీనిపై చర్చకు 10 గంటల సమయాన్ని కేటాయించారు. తీర్మానం నెగ్గాలంటే విపక్షాలకు సాధారణ మెజారిటీ అవసరం. అయితే, స్పీకర్ ఎన్నడూ పక్షపాతంగా వ్యవహరించలేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు. విపక్షంలోని 50 మందికి పైగా ఎంపీలు వ్యక్తిగతంగా తనను కలిసి, ఈ తీర్మానంతో తాము ఏకీభవించడం లేదని, కేవలం ఒత్తిడి మేరకే సంతకాలు చేశామని చెప్పారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారుదేశంలో వంట గ్యాస్ (ఎల్పీజీ) కొరతను నిరసిస్తూ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో విపక్ష నేతలు పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేపట్టారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల సరఫరా వ్యవస్థ దెబ్బతిని, గ్యాస్ ధరలు పెరగడమే కాకుండా సామాన్యులకు సిలిండర్లు దొరకని పరిస్థితి ఏర్పడిందని సిపిఐ ఎంపీ సంతోష్ కుమార్ రాజ్యసభలో వాయిదా తీర్మానాన్ని ఇచ్చారు. 2019 నుంచి లోక్‌సభలో ‘డిప్యూటీ స్పీకర్’ పదవి ఖాళీగా ఉండటం రాజ్యాంగ విరుద్ధమని కాంగ్రెస్ ఆరోపించింది. గతంలో స్పీకర్‌పై తీర్మానం ఉన్నప్పుడు డిప్యూటీ స్పీకర్ సభను నడిపించేవారని, కానీ ప్రస్తుతం ఆ వ్యవస్థే లేకుండా పోయిందని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. కీలక చర్చలుఏపీ వారసత్వ సంపదకు డిజిటల్ సొబగులు..పర్యాటక రంగంలో సాంకేతిక విప్లవం తెస్తూ దేవాలయాలు, వారసత్వ కట్టడాల వద్ద పర్యాటకులకు అద్భుతమైన ‘డిజిటల్ ఇమ్మర్సివ్’ అనుభూతులు కల్పిస్తామని వెల్లడి‘క్రియేటర్ ఎకానమీ’లో ఏపీ యువతకు గ్లోబల్ ప్లాట్‌ఫామ్..కళాకారులు, క్రియేటర్లకు బంపర్ ఆఫర్..పర్యాటక రంగంలో సరికొత్త ఉపాధి మార్గాలు కల్పిస్తామని పేర్కొన్న మంత్రి దుర్గేష్‌ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ కార్యాచరణ వెరసి గ్లోబల్ లీడర్‌గా ఏపీ టూరిజం ఎదిగేందుకు క్రమక్రమంగా అడుగులు పడుతున్నాయి.

# స్పీకర్ క్లీన్ చిట్ ఇవ్వడం తెలంగాణ ప్రజల తీర్పును కాలరాయడమే

ఎంపీగా నా మీద పోటీ చేసిన సాక్ష్యాలు సరిపోవా స్పీకర్ కు అంటూ ప్రశ్నించారు. ఫిరాయింపులను అరికట్టాల్సిన అత్యున్నతమైన స్పీకర్ పదవిలో ఉండి, వాటికి చట్టబద్ధత కల్పించడం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయం అన్నారు. రక్షించాల్సిన వారే భక్షకులుగా మారి రాజ్యాంగ వ్యవస్థలను అధికార పార్టీ చేతిలో బందీగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజల తీర్పును కాంగ్రెస్ పార్టీ అపహాస్యం చేసిన తీరుకు నిదర్శనం. వ్యక్తిగత ప్రయోజనాల కోసం, పదవుల కోసం ప్రజా తీర్పును అంగట్లో సరకులాగా మారిస్తే దానికి స్పీకర్ వత్తాసు పలకడం దురదృష్టకర మన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పార్టీలు పార్టీఫిరాయింపుల చట్టాన్ని కాలరాయడం, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడంలో ఒకరికొకరు పోటీపడి ప్రజాతీర్పునకు వెన్నుపోటు పొడుస్తున్నారు. కళ్లముందు జరుగుతున్న ఈ అన్యాయాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోంది. రాజ్యాంగాన్ని పరిహసిస్తున్న వారికి ప్రజా క్షేత్రంలో తగిన శాస్తి తప్పదన్నారు.ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ గడ్డం ప్రసాద్ ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది. ఒక వ్యక్తి ఒక పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, ఆరు నెలల లోపే మరో పార్టీలో చేరి అదే పార్టీ తరఫున లోక్‌సభకు పోటీ చేయడం రాష్ట్రమంతా తెలుసన్నారు. ఇంత స్పష్టమైన పరిస్థితులు ఉన్నప్పటికీ దాన్ని పార్టీ ఫిరాయింపుగా పరిగణించలేమని చెప్పడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఇది పార్టీ ఫిరాయింపు కాదని చెప్పడం ప్రజాస్వామ్యాన్ని అవమానించే తీర్పు అన్నారు. యాంటీ డిఫెక్షన్ చట్టాన్ని తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ ఆ సమయంలో రాజ్యాంగ సవరణ ద్వారా ఆ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఈ అంశంపై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్?చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో అదే యాంటీ డిఫెక్షన్ చట్టం స్పష్టంగా ఉల్లంఘనకు గురవుతున్న పరిస్థితుల్లో స్పీకర్ ఇలాంటి తీర్పు ఇవ్వడం రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కడమే. రాహుల్ గాంధీ ఒకవైపు రాజ్యాంగాన్ని కాపాడుతున్నామని చెప్పుకుంటూ తిరుగుతున్నారు. కానీ మరోవైపు మీ పార్టీకి చెందిన నాయకుల చర్యలను సమర్థించే విధంగా ఇలాంటి తీర్పులు రావడం ఎలా సమర్థించగలరని ప్రశ్నించారు.తెలంగాణలో ప్రజాస్వామ్యానికి కాంగ్రెస్ పాలనలో అవమానం జరిగిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. పార్టీ ఫిరాయింపుదారుల వ్యవహారంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్ క్లీన్‌చిట్ ఇవ్వడంపై ఆయన స్పందించారు. పార్టీ ఫిరాయింపుదారులకు స్పీకర్ క్లీన్‌చిట్ ఇవ్వడం హాస్యాస్పదమని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ వ్యవహారశైలి ఉందని విమర్శించారు.“దానం నాగేందర్, కడియం శ్రీహరి కేసుల్లో స్పీకర్ తీరు రాజ్యాంగ విరుద్ధం. బీఆర్ఎస్ -- కాంగ్రెస్ ఒకే తీరుతో వ్యవహరిస్తున్నాయి. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ తరఫున ఎంపీగా పోటీ చేసిన దానం నాగేందర్‌పై వేటు వేయకపోవడం అప్రజాస్వామికం. ఫిరాయింపులను అరికట్టాల్సిన స్పీకర్.. క్లీన్‌చిట్ ఇవ్వడంతో ఫిరాయింపులను ప్రోత్సహించినట్టే. ప్రజా తీర్పును కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కాలరాస్తున్నాయి. అధికారంతో వ్యవస్థలను మేనేజ్ చేయవచ్చు కానీ ప్రజల ఆగ్రహాన్ని కాదు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న వారికి ప్రజలే తగిన బుద్ధి చెప్తార”ని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు, చీకటి రోజని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు.

# ఉపాధి హామీ కూలీలు సమస్య తీర్చండి

గద్వాల ప్రతినిధి **మార్చి 13 (హంస కలంన్యూస్):** రాజోలి మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. ఉపాధి హామీ కూలీలకు గత మూడు నెలలుగా పని చేసిన ఇంతవరకు డబ్బులు రావడం లేదని అన్నారు. మరియు రెండు నెలల నుంచి ఉపాధి హామీ పని లేదని అన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి విజయకుమార్ మాట్లాడుతూ ఈ రాజోలి మండలంలో అన్ని గ్రామాలకు ఉపాధి హామీ ఉన్నదని ఈ ఒక్క రాజోలి గ్రామానికి ఉపాధి హామీ నెల రోజుల నుంచి పని పెట్టడం లేదని మండలంలోని వివిధ గ్రామాల కూలీలు రెండు నెలల నుంచి పనులు చేస్తున్న ఇంతవరకు డబ్బులు చెల్లించడం లేదని తక్షణమే కూలీలకు చేసిన పనికి డబ్బులు చెల్లించాలని లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కూలీలతో కలిసి ధర్నా చేస్తామని అన్నారు. పని లేక కూలీలు దూరప్రాంతాలకు పనికి పోతున్నారని విపరీతమైన వర్షాల మూలంగా పంటలు పాడై పని లేక చాలా నాన్న అవస్థలు పడుతున్నామని కూలీలు అన్నారని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచారని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు పని కల్పించకపోతే ప్రభుత్వమే రోజువారి కూలీ ఇవ్వాలని అన్నారు. అలాగే జి రాంజీపథకాన్ని తీసివేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి నీలపల్లి కృష్ణ గిడ్డన్న ప్రభాకర్ రాజు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో సయ్యద్ అబ్దుల్ ఖాదర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



గోదావరిఖని, **మార్చి 13 (హంస కలంన్యూస్):** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత,మత్తు పదార్థాల వినియోగం--అనర్థాలు,సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి హాజరయ్యారు.ముందుగా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పోలీస్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీసీపీ మాట్లాడుతూ..మత్తు పదార్థాలకు బానిసలైతే ఎవరి భవిష్యత్తైనా నాశనం అవుతుందని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని సూచించారు.యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని,ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని తమ ప్రాంతానికి,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..విద్యార్థులు తమలో ఉన్న అపారమైన శక్తిని సరైన దిశలో వినియోగించుకోవాలని తెలిపారు.యువతలో సహజంగా ఉన్న ఉత్సాహం,శక్తిని క్రీడలు,చదువు మరియు సమాజ అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ వయసులో శారీరకంగా,మానసికంగా ఎక్కువ శక్తి ఉంటుందని,ఆ శక్తిని మత్తు పదార్థాల వైపు మళ్లిస్తే ముందుగా ఆరోగ్యం దెబ్బతింటుందని,తరువాత జీవితమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు.మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా దూరం పెట్టాలని,ఎవరికైనా అలాంటి అలవాటు ఉన్నట్లు తెలిసితే ముందుగా వారిని మార్చే ప్రయత్నం చేయాలని,మార్పు రాకపోతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా,వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.అలాగే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా యువతలోనే జరుగుతున్నాయని పేర్కొన్నారు.నివేదికల ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో 60 నుంచి 70 శాతం వరకు యువకులే బాధితులవుతున్నారని తెలిపారు.వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారును నడిపే సమయంలో సీటుబెల్ట్ ధరించాలని సూచించారు.ఎప్పుడూ రహదారి ఎడమ వైపునే ప్రయాణించాలని,భారీ వాహనాలను దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరించారు.సైబర్ నేరాల విషయంలో కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్,ఓటీపీలు అడగడం,అనుమానాస్పద లింకులు పంపడం వంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.గతంలో తల్లిదండ్రులు అపరిచితులు ఇచ్చే చాక్లెట్‌లను తీసుకోవద్దని చెప్పేవారని,ఇప్పుడు అదే మోసం మొబైల్ ఫోన్ ద్వారా వచ్చే లింకులు,మెసేజ్‌ల రూపంలో జరుగుతోందని వివరించారు.మొబైల్ ఫోన్ ద్వారా ప్రపంచంతో అనుసంధానం సాధ్యమవుతున్నప్పటికీ,అదే సమయంలో సైబర్ నేరస్థులకు కూడా అవకాశం కలుగుతుందని చెప్పారు.అందువల్ల ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్‌ను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని,అప్రమత్తంగా ఉంటేనే నేరాల నుంచి రక్షణ పొందగలమని సూచించారు.మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి పోలీస్ కళాబృందం పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్ వినియోగం--అనర్థాలపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్,ప్రవచనకర్త ఎస్.పి.నాయక్ బంజారా,గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి,రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు,గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐలు రమేష్,అనూష,పోలీస్ సిబ్బంది,సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలోని మాజీ కార్పోరేటర్ల బృందం



**మార్చి 13 (హంస కలంన్యూస్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి .సృజన (ఐఏఎస్) ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో మాజీ కార్పోరేటర్ల బృందం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మూసాపేట్ డివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యలను మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ కమీషనర్ కి విన్నవించారు. మూసాపేట్ లో ప్రధానంగా ఉన్నటువంటి ట్రాఫిక్ సమస్య వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు.మూసాపేట్ చౌరస్తా నుంచి ఆంజనేయ నగర్ వరకు రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని ఎన్ని సార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని, దయచేసి రోడ్డు విస్తరణ చేపట్టి స్థానికులకు ట్రాఫిక్ నుంచి విముక్తి కల్పించాలని కోరారు. డివిజన్ లో పారిశుద్ధ్య పనులు ఆశించినంతగా లేవని వారి దృష్టికి తీసుకెళ్లారు. మాతా వైన్స్ నుండి హెచ్.పి రోడ్డు లలితా కిరాణా వరకు రోడ్డు మీద వాహనాలను తొలగించి చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు పగడాల బాబు రావు,ఆవుల రవీందర్ రెడ్డి,మందాడి శ్రీనివాస్ రావు, మాధవరం రంగారావు,సబిహా గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనతో కుత్బుల్లాపూర్ ను మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**మార్చి 13 (హంస కలంన్యూస్):** జిహెచ్ఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి భౌరంపేట లోని లహరి గ్రీన్ పార్క్ నందు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేద విభాగాల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఔటర్ రింగ్ రోడ్ నుంచి కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి గుంతల మయంగా మారిందని తద్వారా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో రోడ్డుపై వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మంజీరా వాటర్ పైప్ లైన్ సదుపాయాన్ని కల్పించడంతోపాటు భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను మరింత అభివృద్ధి పరచాలని ఎమ్మెల్యే కి విన్నవించారు. అనంతరం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... మౌనిక వసతుల కల్పనలో భాగంగా గత 12 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి కుత్బుల్లాపూర్ లోని అన్ని ప్రాంతాలలో మౌనిక వసతులు కల్పించామని, రానున్న రోజుల్లో మౌలిక వసతులను మరింత అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, లహరి గ్రీన్ పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ వెలగపూడి శ్రీనివాస్, పాక్స్ డైరెక్టర్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు బెంబడి బుచ్చిరెడ్డి, మురళి యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు ఎస్.వి. సురేందర్ రెడ్డి, ధర్మా రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో కనీసం 15% విద్యా రంగానికి కేటాయించాలి - ఏ బి వి పి, డిమాండ్




**మార్చి 13 (హంస కలంన్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కూకట్ పల్లి నగర శాఖ ఆధ్వర్యంలో నేడు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాఘవేంద్ర మాట్లాడుతూ, రాబోయే మార్చి 20న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కనీసం 15% బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా విద్యారంగాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు సంబంధించిన స్కాలర్షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఇప్పటికీ విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాఘవేంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు తమ విద్యను కొనసాగించడంలో తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న అన్ని స్కాలర్షిప్లు మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా, విద్యా కమిషన్ సమర్పించిన తప్పుడు మరియు వాస్తవాలకు విరుద్ధమైన నివేదిక విద్యార్థుల ప్రయోజనాలకు పూర్తిగా వ్యతిరేకమని, ఈ నివేదికను తక్షణమే రద్దు చేయడంతో పాటు విద్యా కమిషన్ను కూడా రద్దు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి రాకేష్, మరియు శ్యామ్, నరసింహ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరితగతిన వైద్య సేవలతో తార్నాక ఆర్టీసీ ఆసుపత్రికి కొత్త హంగులు"

ఆర్టీసీ ఆసుపత్రిలో రోగుల వద్దకే వెళ్లే అత్యాధునిక పోర్టబుల్ ఎక్సరే సౌకర్యం ఇకపై ఆర్టీసీ ఆసుపత్రిలో అందుబాటులోకి."

తార్నాక ఆర్టీసీ ఆసుపత్రికి కెనరా బ్యాంక్ 'క్యాన్ ఫిన్ హోమ్స్' రూ. 20 లక్షల విలువైన పోర్టబుల్ ఎక్సరే మిషన్ అందజేత."

రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కెనరా బ్యాంక్ జోనల్ హెడ్ శ్రీ గూడ లక్ష్మణ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ & సీఎంఓ శ్రీమతి ఎన్.శైలజ మూర్తి ."







**మార్చి 13 (హంస కలంన్యూస్):** తెలంగాణ ఆర్టీసీ వీసీ & ఎండీ శ్రీ వై. నాగిరెడ్డి చొరవతో తార్నాకలోని ఆర్టీసీ ఆసుపత్రి వైద్య సేవల్లో మరో ముందడుగు పడింది... సామాజిక బాధ్యతలో భాగంగా కెనరా బ్యాంక్ అనుబంధ సంస్థ 'క్యాన్ ఫిన్ హోమ్స్' వారు రూ. 20 లక్షల విలువైన అత్యాధునిక 'మొబైల్ డిజిటల్ పోర్టబుల్ ఎక్సరే' మిషన్‌ను ఆసుపత్రికి విరాళంగా అందజేశారు. ఈ నూతన యంత్రాన్ని కెనరా బ్యాంక్ తెలంగాణ జోనల్ హెడ్ గూడ లక్ష్మణ్ మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ & సిఎమ్‌ఓ శ్రీమతి ఎన్.శైలజ మూర్తి శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ & సీఎంఓ శ్రీమతి శైలజ మూర్తి మాట్లాడుతూ.. సమాజ సేవలో భాగంగా బ్యాంకింగ్ సంస్థలు ముందుకు వచ్చి తమవంతు సహాయం అందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ మొబైల్ డిజిటల్ పోర్టబుల్ ఎక్సరే మిషన్ అందుబాటులోకి రావడంతో వార్డుల్లో ఉన్న పేషంట్ల వద్దకే నేరుగా వెళ్లి ఎక్సరే తీసే అవకాశం ఉంటుందని, దీనివల్ల రోగులకు మరింత త్వరితగతిన మరియు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆమె వివరించారు. కెనరా బ్యాంక్ తెలంగాణ జోనల్ హెడ్ గూడ లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వీసీ & ఎండీ నాగిరెడ్డి నేతృత్వంలో తార్నాక ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు సిబ్బంది చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో కెనరా బ్యాంక్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ అడ్మినిస్ట్రేటర్ పి. శ్రీనివాస్, కెనరా బ్యాంక్ మేనేజర్లు టి.టి. అచ్యుతానందం, అశోక్ గౌతమ్, పలువురు వైద్యులు మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దాయన భరోసా ఉంటే అది వేరే లెవెల్ అంతే..



**మార్చి 13 (హంస కలంన్యూస్):** కాంగ్రెస్ వరుస కేసులతో వేధిస్తున్న సందర్భంగా పెద్దాయన కేసీఆర్ ని ఎర్రవెల్లి నివాసంలో కలవడం జరిగింది.వారి ఆశీస్సులు తీసుకోవడం గొప్ప మనోధైర్యాన్ని ఇచ్చింది,వారి నాయకత్వంలో ఉద్యమకాలం నుండి అడుగు ముందుకే తప్పితే వెనుకకు వెయ్యలేదు వెయ్యను కూడ, నాకంఠంలో ప్రాణమున్నంత వరకు ఇదే తరహా పోరాటం కొనసాగిస్తాను. నాడైన నేడైనా మా పెద్దాయన కేసీఆర్ ,మా అన్న రామన్న అండదండలతో నా ఉద్యమ,రాజకీయా ప్రయాణాలు కొనసాగిస్తున్న,నా బలం నా బలహీనత పెద్దాయనే,మా రామన్ననే .. జై కేటిఆర్.. జై జై కేసీఆర్..

## మంచినీటి సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది... మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్





**మార్చి 13 (హంస కలంన్యూస్):** వేసవికాలం ఆరంభంలోనే తాగునీటిని అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని జగద్గిరి గుట్ట డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆరోపించారు. జగద్గిరిగుట్ట డివిజన్ ఆర్ జి కే కాలనీలో గత రెండు నెలల నుండి మంచినీటి సరఫరా చేయడం లేదని కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ కు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం కాలనీవాసులతో కలిసి జగద్గిరిగుట్ట జలమండలి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో రోజు విడిచి మూడు గంటల పాటు నిరవధికంగా మంచినీటి సరఫరా చేసి స్థానిక ప్రజలకు ఎలాంటి నీటి కొరత లేకుండా చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మూడు రోజులకు ఒకసారి నీటి సరఫరా చేస్తుందని అది కూడా కేవలం ఒక గంట పాటు మాత్రమే సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మార్చి నెలలోనే తాగునీటి కొరత ఉంటే ఏప్రిల్, మే మాసంలో పరిస్థితిని అంచనా వేస్తేనే భయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మపురి అంజయ్య. నాయకులు భూపతి రెడ్డి. పరశురాములు వెంకటస్వామి గౌడ్., నరసింహారెడ్డి హనుమంతు బ్రహ్మాచారి. సంపత్ రెడ్డి సునీల్ రెడ్డి. కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శిల్ప బృందావనంలోని



**మార్చి 13 (హంస కలంన్యూస్):** శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సందర్భంగా డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పల్లకి సేవలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## శుక్రవారం కేపీహెచ్బీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు క్యాంప్ కార్యాలయంలో





**మార్చి 13 (హంస కలంన్యూస్):** కూకట్పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా మందడి శ్రీనివాసరావు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారిని సత్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాల్లో దూసుకెళ్తూ విజయం సాధిస్తున్నారని... వారు అనుకున్న లక్ష్యం దిశగా ముందుకు వెళుతూ అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు... ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళ నాయకులు పాల్గొన్నారు....

## వివేకానంద నగర్ కాలనీలో సునీత హోమ్ డెకార్ షాప్ ప్రారంభోత్సవం



**మార్చి 13 (హంస కలంన్యూస్):** ఘనంగా నిర్వహించారు. శ్రీధర్ ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొని షాప్‌ను ప్రారంభించి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజేశ్వరరావు ని శ్రీధర్ మరియు వారి సతీమణి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం షాపులో లభించే వివిధ గృహ అలంకరణ వస్తువులను పరిశీలించిన రాజేశ్వరరావు వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యాపారం నిర్వహించాలని సూచించారు.

## కేపిహెచ్బి కాలనీ ఐదవ పేజ్ 9 యార్డ్స్ వస్త్రాలయం నందు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో



**మార్చి 13 (హంస కలంన్యూస్):** బసవతారకం ఇండో అమెరికన్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది స్త్రీ పురుషులు వచ్చి స్క్రీనింగ్ చేయించుకోవడం జరిగింది ఇలాంటి ప్రజా హితమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన 9 యాడ్ యజమాని లక్ష్మణ్ కు సాయిబాబు చౌదరి కృతజ్ఞతలు తెలియజేశారు సమాజంలో క్యాన్సర్ మహమ్మారి పెరుగుతుందని, ప్లాస్టిక్ ఆధారిత ఆహారాన్ని ప్రజలు ఎక్కువగా తీసుకుంటున్నారని దానివల్ల క్యాన్సర్ రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని క్యాన్సర్ భయముతో కాకుండా బాధ్యతతో స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా ఈ క్యాన్సర్ ని అరికట్టవచ్చని మందలపు సాయిబాబు చౌదరి తెలియజేశారు అదే విధంగా రేపు అనగా14/03/2026 శనివారం నాడు గోపాల్ నగర్ వెస్ట్రన్ ఫీల్డ్ స్కూల్లో ఉదయం 9 గంటల నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయబడుతుందని తెలియజేశారు ప్రజలకు బసవతారకం హాస్పటల్ యాజమాన్యం నందమూరి బాలకృష్ణ చేస్తున్న సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, డాక్టర్ బిందు, శ్రవణ్ కుమారి, డాక్టర్ సౌమ్య, డాక్టర్ అబ్దుల్, డాక్టర్ అభిబ, లైన్స్ రేఖ, సత్య, రత్నాకర్, నవీన్, త్రినాధ్, వీరన్న బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## భార్య వేధింపులు తాళలేక భర్త ఆత్మహత్య.







**మార్చి 13 (హంస కలంన్యూస్):** నేరేడ్మేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మీనగర్‌కు చెందిన నగెల్లి శ్రీనివాస్(41) ఓ ప్రైవేట్ ఉద్యోగి. అతని స్వగ్రామం మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్. శ్రీనివాస్ 2012లో జ్యోతిని పెళ్లి చేసుకున్నాడు. ఈ దంపతులకు ఓ కుమారుడు ఉన్నాడు. భార్ గ్రూప్స్ పరీక్షలకు ప్రీపేర్ అయ్యేందుకు భర్త శ్రీనివాస్ చాలా హెల్ప్ చేశాడు. భర్త సహాయంతో జ్యోతి గ్రూప్స్‌లో విజయం సాధించి ఎక్సైజ్ సీఐగా నియమితులయ్యింది. ఉద్యోగం వచ్చిన తర్వాత భర్తను దూరం పెట్టడం స్టార్ట్ చేసింది. అంతే కాదు.. భర్తపై వరకట్నం వేధింపులు, విడాకుల కేసులు పెట్టింది. వేధింపులకు పాల్పడటంతో శ్రీనివాస్ తట్టుకోలేకపోయాడు. తీవ్ర మనస్తాపానికి గురై నిన్న రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. 'భార్య వేధింపులు, కేసుల కారణంగా ఆత్మహత్య చేసుకుంటున్నాను' అని సూసైడ్ నోట్ రాశాడు. శ్రీనివాస్ సోదరుడు శివకృష్ణ ఇంటికి వచ్చి చూడగా అతను మృతిచెందినట్లు గుర్తించాడు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. సోదరుడి ఫిర్యాదు మేరకు శ్రీనివాస్ భార్య జ్యోతి సహా మరో 10 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## నా ఇష్టాన్ని ఎవరూ అర్థం చేసుకోలేదు.. పెళ్లి రద్దు తర్వాత తొలిసారి స్పందించిన స్మృతీ

స్మృతీ మందాన.. ప్రముఖ క్రికెటర్ గా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న ఈమె.. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వ్యక్తిగత కారణాలవల్ల వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. ప్రముఖ సంగీత స్వరకర్త పలాశ్ ముచ్చల్ తో ప్రేమలో పడి ,ఈ ఏడాది నవంబర్ లో నిశ్చితార్థం చేసుకున్నారు. పెళ్లికి కూడా అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. అయితే సడన్ గా స్మృతీ మందాన తండ్రి హాస్పిటల్ పాలవడం.. ఆ మరుసటి రోజు పలాశ్ ముచ్చల్ కూడా హాస్పిటల్లో అనారోగ్యంతో చేరారు. త్వరలోనే పెళ్లి కూడా చేసుకోబోతున్నారు అనుకున్న ఈ జంట సడన్గా పెళ్లిని రద్దు చేసుకుంటూ సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ఇకపోతే వీరిద్దరూ పెళ్లి రద్దు చేసుకోవడానికి అసలు కారణాన్ని తెలియజేయలేదు. కానీ తమ నిర్ణయాన్ని గౌరవించాలని, తమ గోప్యతకు భంగం కలిగించకూడదు అంటూ సోషల్ మీడియా వేదికగా అభ్యర్థించిన విషయం తెలిసింది. ఇకపోతే ఇప్పుడు పెళ్లి రద్దు తర్వాత తొలిసారి ఒక కార్యక్రమంలో పాల్గొన్న స్మృతీ మందాన చేసిన కామెంట్లు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ముఖ్యంగా తనను ఎవరు అర్థం చేసుకోలేదని, ఇక దానికంటే మించింది మరొకటి లేదు అంటూ చెప్పుకొచ్చింది. అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే! ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన అమెజాన్ సంభవ్ సమ్మిట్ లో పాల్గొన్న స్మృతీ మందాన మాట్లాడుతూ.. "క్రికెట్ కంటే నాకు మరేది కూడా ఇష్టం లేదు. ఇండియన్ జెర్సీ ధరించామంటే సమస్యలన్నింటినీ పక్కన పెట్టేసి.. ఎలాగైనా సరే విజయం సాధించాలనే కోరిక మనలో బలంగా పాతుకుపోతుంది. ముఖ్యంగా ఆ ఆలోచన మాత్రమే జీవితంపై దృష్టి పెట్టడానికి సహాయపడుతుంది. నిజానికి నాకు చిన్నప్పుడే బ్యాటింగ్ పట్ల ఎంతో పిచ్చి ఉండేది. కానీ దానిని ఎవరూ అర్థం చేసుకోలేదు. అయితే నా మనసులో నేను ఎప్పటికైనా ప్రపంచ ఛాంపియన్ అని పిలవబడాలని కోరుకున్నాను. కి ఊపిరి పోసే ప్రాజెక్ట్ ఏది..? నిజానికి నేను ముక్కు సూటిగా మాట్లాడే వ్యక్తిని. దేని గురించి ఎక్కువగా ఆలోచించి నా జీవితాన్ని కష్టాల మయం చేసుకోను. నేను నమ్మేది ఒక్కటే తెరవెనుక ఎంత పనిచేసిన మైదానంలో ఏం చేస్తున్నారు అనేదే అందరూ చూసి తీర్పు ఇస్తారు. కానీ నేను.. నన్ను లేదా జట్టు గురించి తీర్పు చెప్పేది మనం తెర వెనుక చేసే పని మాత్రమే". అంటూ స్మృతి మందాన చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈమె చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. బాలయ్య 'అఖండ-2'.. బోయపాటికి ఇప్పుడు అవసరం! స్మృతీ మందాన విషయానికి వస్తే.. స్మృతి శ్రీనివాస్ మందాన ఈమె భారత మహిళా జాతీయ జట్టు తరఫున ఆడే భారత క్రికెటర్ గా పేరు సొంతం చేసుకుంది. తన అద్భుతమైన ప్రదర్శనతో ఎన్నో విజయాలను అందుకుంది. 2018 జూన్ లో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు ఈమెను ఉత్తమ మహిళ అంతర్జాతీయ క్రికెటర్ గా పేర్కొంది. ఐసిసి వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ గా 2018లో ఎంపికయింది అలాగే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈమెకు ఉత్తమ మహిళా క్రికెటర్ గా అవార్డును ప్రధానం చేశారు.

## అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే!




నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వస్తున్న 'అఖండ 2: తాండవం' పై అంచనాలు ఎలా ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. డివోషనల్ టచ్ తో కూడిన మాస్ సినిమా కావడంతో ఫ్యామిలీస్, మాస్ ఆడియెన్స్ ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమా ఓవర్సీస్ బిజినెస్ వ్యవహారం ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. అఖండ ముందు వరకు బాలకృష్ణ సినిమాలకు ఓవర్సీస్ లో ఒక లిమిటెడ్ మార్కెట్ ఉండేది. కానీ అఖండ సినిమా ఆ లెక్కలను మార్చేసింది. దీంతో సీక్వెల్ కు అక్కడ భారీ డిమాండ్ ఏర్పడింది. తాజా సమాచారం ప్రకారం ఓవర్సీస్ రైట్స్ మొత్తం ఒకే బయ్యర్ తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే మొదట అనుకున్న డీల్ కు, ఇప్పటి పరిస్థితికి కొంత తేడా వచ్చింది. సినిమా విడుదల వాయిదా పడటం, అనుకున్న సమయానికి రాకపోవడంతో ఫైనాన్షియల్ గా డీల్స్ లో కొన్ని మార్పులు జరిగాయట. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? దీంతో ఇప్పుడు నార్త్ అమెరికాలో 'అఖండ 2' బ్రేక్ ఈవెన్ టార్గెట్ రివైజ్ అయినట్లు సమాచారం. లేటెస్ట్ ట్రేడ్ లెక్కల ప్రకారం ఈ సినిమా అక్కడ సేఫ్ జోన్ లోకి రావాలంటే ఏకంగా 1.5 మిలియన్ డాలర్లు రాబట్టాల్సి ఉందట. ఇది చిన్న టార్గెట్ ఏమీ కాదు. బాలయ్య కెరీర్ లోనే ఇది ఓవర్సీస్ లో అత్యంత పెద్ద టార్గెట్ అని చెప్పవచ్చు. గతంలో బాలయ్య సినిమాలు అక్కడ మంచి విజయాలు సాధించినా, ఈ మార్క్ ను టచ్ చేయడం అనేది ఒక సవాలే. ఎందుకంటే బాలకృష్ణ కెరీర్ లో అక్కడ హైయెస్ట్ గ్రాసర్స్ గా నిలిచిన సినిమాలు కూడా ఈ నెంబర్ కు కొంచెం దూరంలోనే ఆగిపోయాయి. ఉదాహరణకు సూపర్ హిట్ అయిన 'భగవంత్ కేసరి' అక్కడ సుమారు 1.26 మిలియన్ డాలర్లు రాబట్టింది. అలాగే 'వీరసింహారెడ్డి' కూడా దాదాపు అదే రేంజ్ లో కలెక్షన్స్ సాధించింది. అంటే ఇప్పుడు 'అఖండ 2' హిట్ అనిపించుకోవాలంటే బాలయ్య తన పాత రికార్డులను బద్దలు కొట్టడమే కాకుండా, కెరీర్ బెస్ట్ ఫిగర్స్ ను నమోదు చేయాల్సి ఉంటుంది. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! నిజానికి 1.5 మిలియన్ డాలర్లు అనేది మిగతా స్టార్ హీరోలకు సాధారణ విషయం కావచ్చు కానీ, బాలయ్య మార్కెట్ కు ఇది గట్టి టార్గెట్. సినిమా టాక్ ఏమాత్రం తేడా కొట్టినా బయ్యర్లకు నష్టాలు తప్పవు. కేవలం ఆరంభంలో వచ్చే ఓపెనింగ్స్ మీదే కాకుండా, లాంగ్ రన్ ఉంటేనే ఈ బ్రేక్ ఈవెన్ మార్క్ ను దాటగలరు. అయితే అఖండ సిరీస్ కు ఉన్న బ్రాండ్ ఇమేజ్, శివ తత్వం సెంటిమెంట్ వర్కవుట్ అయితే ఈ టార్గెట్ ను రీచ్ అవ్వడం అసాధ్యమేమీ కాదు. కాకపోతే కంటెంట్ ఎక్స్ట్రార్డినరీగా ఉండాలి. మామూలు హిట్ టాక్ వస్తే సరిపోదు, బ్లాక్ బస్టర్ టాక్ వస్తేనే నార్త్ అమెరికాలో బాలయ్య ఈ 1.5 మిలియన్ డాలర్ల మార్క్ ని దాటగలరు. మరి బాలయ్య ఈ టార్గెట్ ను ఎలా ఛేదిస్తారో చూడాలి.

## బాలయ్య 'అఖండ-2'.. బోయపాటికి ఇప్పుడు అవసరం!



**ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానున్న అఖండ 2పై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి.**

టాలీవుడ్ సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ లీడ్ రోల్ లో బోయపాటి శ్రీను తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ అఖండ 2: తాండవం. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన అఖండకు సీక్వెల్ గా రూపొందిన ఆ సినిమా డిసెంబర్ 12వ తేదీన రిలీజ్ కానుంది. మరికొన్ని గంటల్లో ప్రీమియర్స్ తో సందడి మొదలు కానుంది. ప్రపంచవ్యాప్తంగా పాన్ ఇండియా రేంజ్ లో రిలీజ్ కానున్న అఖండ 2పై ఆడియన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. ఒక్కో అప్డేట్ తో మేకర్స్ వాటిని పెంచుకుంటూ పోతున్నారు. కొత్త కొత్త అప్డేట్స్ తో సందడి చేస్తూ మంచి బజ్ క్రియేట్ చేస్తున్నారు. ఏదేమైనా సినిమా ఇప్పుడు బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని అంతా ఎక్స్పెక్ట్ చేస్తున్నారు. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? మేకర్స్ కూడా అదే నమ్మకంతో ఉన్నారు. ముఖ్యంగా డైరెక్టర్ బోయపాటి శ్రీను అని చెప్పాలి. ఎందుకంటే ఆయనకు ఇప్పుడు భారీ హిట్ అవసరం. చాలా కీలకం కూడా. బాలయ్యతో అఖండ చేసి పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్న బోయపాటి.. ఆ తర్వాత నుంచి ఇప్పటి ఒక్క మూవీ మాత్రమే రూపొందించారు. అదే రామ్ పోతినేని స్కంద. భారీ అంచనాల మధ్య రెండేళ్ల క్రితం రిలీజ్ అయిన స్కంద మూవీ డిజాస్టర్ గా మిగిలింది. ఆ సమయంలో బోయపాటి శ్రీను విమర్శలు కూడా ఎదుర్కొన్నారు. స్కంద తర్వాత అఖండ 2 తాండవంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆ సినిమాతో కమ్ బ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. ఇవ్వాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! అయితే బోయపాటి, బాలయ్య కాంబినేషన్ కు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఇప్పటికే వారి కాంబినేషన్ లో వచ్చిన సినిమాలు అన్నీ సూపర్ హిట్లే. ఒక్కటి కూడా నిరాశపరిచిందని చెప్పలేం. సింహ, లెజెండ్, అఖండ.. మూడు కూడా ఆడియన్స్ ను ఆకట్టుకున్నాయి. బాక్సాఫీస్ వద్ద కమర్షియల్ గా కూడా వర్కౌట్ అయ్యాయి. కాబట్టి ఇప్పుడు అఖండ 2 క్లిక్ అవుతుందని కూడా అంచనాలు ఉన్నాయి. ఆ సినిమా కోసం బోయపాటి కొన్ని నెలల పాటు స్క్రిప్ట్ వర్క్ చేశారు. దర్శకత్వం వహించే విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. బాలయ్య ఇమేజ్ కు తగ్గట్టు మూవీని తీర్చిదిద్దారని తెలుస్తోంది. అదే సమయంలో అఖండ విజయం.. బోయపాటికి నెక్స్ట్ మూవీ విషయంలో హెల్ప్ అవుతుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో ఆయన తన తదుపరి సినిమా చేయనున్నారని సమాచారం. మరి అఖండ 2 తాండవం ఎలాంటి రిజల్ట్ సాధిస్తుందో వేచి చూడాలి.



## ప్రభాస్ ను నమ్మి.. రూ.4500 కోట్లా?

ప్రభాస్ సినిమాల లైనప్ చూస్తే ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. బాహుబలి తర్వాత ఆయన మార్కెట్ రేంజ్ పెరిగిన మాట వాస్తవమే అయినా, ప్రతీ సినిమాకు వందల కోట్ల బిజినెస్ జరగడం అనేది చిన్న విషయం కాదు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఉన్న ఐదు సినిమాలు బడ్జెట్ పరంగానే కాదు, బిజినెస్ పరంగా కూడా భారీగానే ఉన్నాయి. అయితే ఈ సినిమాలపై మార్కెట్ లో వినిపిస్తున్న లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం కలగకమానదు. ముందుగా మారుతి దర్శకత్వంలో వస్తున్న 'ది రాజా సాబ్' పై బయట బజ్ కాస్త తక్కువగానే ఉన్నా, హారర్ కామెడీ జానర్ కాబట్టి సేఫ్ జోన్ లోనే ఉంది. దీనికి దాదాపు రూ. 400 కోట్ల వరకు బిజినెస్ జరిగే ఛాన్స్ ఉందట. ఇక హను రాఘవపూడి 'ఫౌజీ' సినిమా వార్ డ్రామాగా వస్తోంది. దర్శకుడికి ఉన్న క్లాస్ ఇమేజ్, ప్రభాస్ మాస్ ఇమేజ్ కలిస్తే.. ఈ సినిమా మీద ట్రేడ్ లో రూ. 600 కోట్ల వరకు అంచనాలు ఉన్నాయి. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? ఇక అసలైన మార్కెట్ పెద్ద సినిమాల దగ్గరే ఉంది. ప్రశాంత్ నీల్ 'సలార్ 2' కు పార్ట్ 1 సక్సెస్ బాగా ప్లస్ అవుతుంది. ఆ హైప్ తో ఈజీగా రూ. 800 నుంచి 900 కోట్ల బిజినెస్ ఆశించవచ్చు. అలాగే సందీప్ రెడ్డి వంగాతో చేయబోయే 'స్పిరిట్' సినిమాపై ఉన్న క్రేజ్ వేరు. ఈ కాంబినేషన్ కున్న డిమాండ్ దృష్ట్యా రూ. 1200 కోట్ల వరకు బిజినెస్ జరిగినా ఆశ్చర్యం లేదు. వీటన్నింటిలో పెద్దది 'కల్కి 2'. మొదటి భాగం గ్లోబల్ గా ఆడింది కాబట్టి, రెండో భాగం బిజినెస్ అంతకు మించి ఉండబోతోంది. రైట్స్ పరంగా చూసుకుంటే ఇది రూ. 1350 కోట్ల మార్కును టచ్ చేసే అవకాశం ఉంది. ఇలా చూస్తే ప్రతీ సినిమా తనదైన స్థాయిలో మార్కెట్ ను సెట్ చేసుకుంటూ పోయేలా కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ప్రస్తుతం వినిపిస్తున్న ప్రాథమిక అంచనాలు మాత్రమే. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ఈ ఐదు సినిమాల మొత్తం లెక్కలు ఒకసారి గమనిస్తే అసలు విషయం అర్థమవుతుంది. రాజా సాబ్ నుంచి కల్కి 2 వరకు ప్రభాస్ లైనప్ లో ఉన్న సినిమాలన్నింటినీ కలిపి చూస్తే.. రాబోయే రోజుల్లో ప్రభాస్ మీద జరగనున్న టోటల్ బిజినెస్ లెక్కలు మారుతున్నాయి. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం.. ఈ ఐదు సినిమాల మొత్తం బిజినెస్ దగ్గర దగ్గర రూ. 4000 వేల నుంచి 4500 కోట్ల వరకు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక హీరో మార్కెట్ ఈ రేంజ్ లో ఉండటం విశేషమే. అయితే ఇంత భారీ బిజినెస్ జరగడం ఎంత గొప్పో, అంతే రిస్క్ తో కూడుకున్న పని కూడా. ఏ చిన్న తేడా వచ్చినా బయ్యర్లు నష్టపోయే ప్రమాదం ఉంది. కేవలం కాంబినేషన్ల క్రేజ్ మీదే కాకుండా కంటెంట్ కూడా స్ట్రాంగ్ గా ఉంటేనే ఈ నెంబర్లు సాధ్యమవుతాయి. మరి బాక్సాఫీస్ దగ్గర ప్రభాస్ ఈ టార్గెట్ ను ఎలా రీచ్ అవుతారో, ఈ 4500 కోట్ల మార్కును ఎలా జస్టిఫై చేస్తారో వేచి చూడాలి.



## రిసార్ట్ లో ప్రగ్యా హెయలు.. హాట్ ట్రీట్ కి ఫ్యాన్స్ గుండెల్లో గుబులు!



ప్రగ్యా జైస్వాల్.. సినిమాల కంటే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను అలరించే ఈ ముద్దుగుమ్మ.. ఎప్పటికప్పుడు తన హాట్ ట్రీట్ తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టిస్తోంది అనడంలో సందేహం లేదు. ఇందులో భాగంగానే తాజాగా ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో కలిసి వెకేషన్ లో భాగంగా ఒక రిసార్ట్ కు వెళ్లిన ఈమె.. అక్కడ తన అందాలతో హాట్ ఫోజులతో కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోందని చెప్పవచ్చు. తాజాగా ఇంస్టాగ్రామ్ వేదికగా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మారుతి లిస్ట్ లో మెగాస్టార్..? ముఖ్యంగా సీబ్లూ, ఎల్లో కలర్ కాంబినేషన్ లో షర్టు, షార్ట్ ధరించి తన అందాలతో మెస్మరైజ్ చేసిన ఈమె.. మరో ఫోటోలో బికినీ అందాలతో ఆశ్చర్యపరిచింది. ఇంకొన్ని ఫోటోలలో షిప్పులో ఫ్యామిలీ, ఫ్రెండ్స్ తో ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు అలాగే రిసార్ట్ లో వారు ఇష్టంగా తీసుకున్న డెసర్ట్ కు సంబంధించిన ఫోటోలను కూడా ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసింది. ఇక ప్రస్తుతం వెకేషన్ లో ఈమె చిల్ అవుతూ ఎంజాయ్ చేస్తున్న మూమెంట్స్ కి సంబంధించిన ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ ఫోటోలలో ప్రగ్యా జైస్వాల్ ను చూస్తుంటే ఈమె ఏ రేంజ్ లో వెకేషన్ ని ఆస్వాదిస్తుందో అర్థం అవుతోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికైతే ఇలా వెకేషన్స్ తో తన మైండ్ ను మరింత రిఫ్రెష్ చేసుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. వెంకీ చేతిలో బ్యాగ్ మల్లీశ్వరి 2.0! ప్రగ్యా జైస్వాల్ విషయానికి వస్తే.. మధ్యప్రదేశ్ లోని జబల్పూర్ లో జన్మించిన ఈమె.. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్లో చదివింది. సింబయాసిస్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నప్పుడు వివిధ రకాల అందాల పోటీలలో పాల్గొని విజయాన్ని అందుకున్న ఈమె.. క్రమంగా మోడల్గా ఎదిగింది. కళా , సంస్కృతి రంగంలో ఈమె సాధించిన విజయానికి 2014 జనవరి 22న సింబయాసిస్ సాంస్కృటిక్ పురస్కారం లభించింది . కాలక్రమేనా మోడల్గా అవతరించిన ప్రగ్యా జైస్వాల్ ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలలో పాల్గొని.. మిస్ ఫ్రెష్ ఫేస్, మిస్ డ్యాన్సింగ్ క్వీన్, మిస్ ఫ్రెండ్ ఆఫ్ ఎర్త్ వంటి టైటిల్స్ ను సొంతం చేసుకుంది. మిలీనియం హైపర్ మార్కెట్ ఫర్ దుబాయ్, డాబర్ వాటిక, ఎఫ్బిబి, రిలయన్స్ డిజిటల్ వంటి పాపులర్ బ్రాండ్స్ కు అంబాసిడర్ గా కూడా పనిచేసింది. అఖండ 2 ఓవర్సీస్.. ఇది పెద్ద పరీక్షే! ఇక మరొకవైపు సినీ రంగంలోకి కూడా అడుగుపెట్టింది ఈ ముద్దుగుమ్మ. 2015లో ఒకేసారి తెలుగు, హిందీ, తమిళ్ భాషలలో చిత్రాలు చేసి సినీ రంగంలోకి అరంగేట్రం చేసింది. అలా 2015లో మిర్చి లాంటి కుర్రాడు అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. క్రిష్ దర్శకత్వంలో వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన కంచే సినిమాలో హీరోయిన్గా నటించి భారీ పాపులారిటీ అందుకుంది. అంతేకాదు ఇందులో ఉత్తమ నటన కనబరిచినందుకు ఈమెకు ఉత్తమ నటి విభాగంలో గద్దర్ అవార్డు కూడా లభించింది. అఖండ, డాకు మహారాజ్ సినిమాలతో ప్రేక్షకులను అలరించింది ఈ ముద్దుగుమ్మ.